

## శిఖరాగ్ర చర్చల్లో 'యుద్ధం'!

- ట్రంప్-జెలెన్‌స్కీ మధ్య మాటల తూటాలు
- వైట్‌హౌస్‌లో అర్ధాంతరంగా ముగిసిన సమావేశం

› 7

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



రంజాన్ మాసం షురూ › 7

ఆదివారం SUNDAY 2.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 266 ‖ వెల (Price) రూ.8.00

తదియ

ఆదివారం, సూర్యోదయం: 6-34, సూర్యాస్తమయం: 6-23. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: తదియ రాత్రి 9-02 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉదయం 8-58 వరకు. వర్జ్యం: రాత్రి 7-49 నుంచి రాత్రి 9-15 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-53 నుంచి సాయంత్రం 6-21 వరకు. దుర్మూహూర్తం: సాయంత్రం 4-47 నుంచి సాయంత్రం 5-34 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-28 నుంచి తెల్లవారుజామున 5-55 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

## సొరంగంలో మరణమృదంగం

# సర్కారు తప్పే.. కుప్పకూలింది!

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) ప్రమాదానికి కారణమేంటి?.. 8 మంది కార్మికుల ప్రాణాలు మట్టి దిబ్బల కింద కలిసిపోయిన దుర్ఘటనకు కారకులెవరు? ఏమాత్రం అంచనాలు లేకుండా.. ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా.. ఆగమేఘాలపై టన్నెల్ పనులను ప్రారంభించడమే కొంపముంచిందా? పొట్టకూటి కోసం రాష్ట్రాలు దాటి వచ్చిన 8 మంది అభాగ్యుల కుటుంబాల్లో ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యమే చిచ్చుపెట్టిందా? శ్రీశైలం నుంచి ఇన్‌లెట్ టన్నెల్‌లో 13.670వ కిలోమీటరు వద్ద 8 మీటర్ల మేర రాతిపొరల్లో పెద్దఎత్తున సందులు ఉండి, వాటి ద్వారా భారీగా నీళ్లు రావడం, మట్టి వదులుగా ఉండడాన్ని (షియర్ జోన్) గతంలోనే గుర్తించినా సమస్య పరిష్కారానికి నామమాత్రపు చర్యలు తీసుకుంటూ పనుల్లో పురోగతి చూపాలన్న కంపెనీ అత్యుత్సాహమే ప్రమాదానికి దారితీసిందా? అంటే 'అవును' అనే నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూణ్నెళ్లకే ప్రాజెక్టుపై సమీక్షించి, 20 నెలల్లోనే పూర్తిచేస్తామని హడావుడి చేసి, కాంట్రాక్టు కంపెనీపై తీవ్ర ఒత్తిడి చేసిందని, ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా కేవలం గ్రౌటింగ్‌కు పరిమితమై కంపెనీ పనులు చేపట్టడం వల్లే సొరంగం కుప్పకూలి 8 మంది బలయ్యారని తేల్చిచెప్తున్నారు.

### ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదంలో అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం

- ఏడాది దాటినా కదలని అవుట్‌లెట్ టీబీఎం యంత్రం
- బేరింగ్ వస్తున్నదంటూ నెలల తరబడి సర్కారు హంగామా
- పురోగతి కోసం ఇన్‌లెట్‌లో హడావుడిగా పనులు ప్రారంభం
- సరైన పరీక్షలు, జాగ్రత్తలు లేకుండానే షియర్‌జోన్‌లో డ్రిల్లింగ్
- జటిలమైన షియర్ జోన్ సమస్యకు కేవలం గ్రౌటింగ్‌తోనే సరి
- మట్టితో సహా జోన్ లోడ్ లెక్కింపులో కొట్టిచ్చినట్టుగా వైఫల్యం
- సీపేజీ నియంత్రణ, మళ్లింపును ఏమాత్రం పట్టించుకోని ఏజెన్సీ
- బాధ్యతను ఏజెన్సీకే వదిలేసి చేతులు దులుపుకొన్న సర్కారు
- ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ దుర్ఘటనపై వెల్లువెత్తుతున్న అనుమానాలు

(గుండాల కృష్ణ)

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మార్చి 1 (నమస్తే తెలంగాణ): మనం ఒక దారిలో నడుచుకుంటూ పోతున్నాం. దారి సాఫీగా ఉన్నపుడు ఎప్పుడూ వేసే అడుగులే వేస్తాం. కానీ ముందు ఒక పెద్ద గుంత వస్తే?! మనం వేసే అడుగులో తేడా ఉంటుంది. ఆ గుంత ఎంత పొడవు ఉన్నది? మనం ఎంతమేర పెద్ద అడుగు వేయాలి? ఇవన్నీ మన మెదడులో అంచనా వేసుకొని అడుగు వేస్తాం. ఆ గుంత దాటామంటే మనం వేసిన అంచనా సరైనదే అనుకుంటాం. గుంతలో పడినట్టయితే మన అంచనా తప్పిందనుకుంటాం. మరి... దీని ని ప్రమాదవశాత్తు జరిగిందనుకోవాలా? అంచనా తప్పి జరిగిందనుకోవాలా? ఇక రెండో విషయం.. ఆ గుంత దాటకుండా మనం ఒక గంట పాటు ఆగాం అనుకుందాం! మనం ఆగడం వల్లనే ఆ గుంత ఏర్పడినట్టవుతుందా?! గంటసేపు ఆగకుండా ముందుగానే అడుగు వేస్తే ఆ గుంత › 2వ పేజీలో



## తవ్వినకొద్దీ వరదలా బురద!

- టన్నెల్‌లో సవాల్‌గా రెస్క్యూ ఆపరేషన్ › 2
- కార్మికుల మృతదేహాల కోసం వెతుకులాట
- నేటి సాయంత్రంలోగా కొలిక్కి వచ్చే అవకాశం
- వాళ్లు బతికుంటారనుకోవట్లే: ఎమ్మెల్యే వంశీకృష్ణ
- నాగర్‌కర్నూల్‌లో రెడీగా ఎనిమిది అంబులెన్స్‌లు



సూర్యాపేట జిల్లా గాజులమల్కాపురంలో పొట్టదశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు వాటర్ ట్యాంకర్‌తో నీళ్లు పడుతున్న రైతు వెంకన్న వేదనను చూసి భావోద్వేగానికి లోనై కంటతడి పెడుతున్న మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

# దండం పెడతా.. సాగుకు నీళ్లియ్యండి

### ఎండుతున్న పంటలను కాపాడండి

- రైతు వెతలను చూసి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కంటతడి
- ఇప్పుడు నీళ్లు వదిలినా సగం పంటైనా చేతికొస్తుంది
- కాళేశ్వరం అప్పగించండి.. మూడ్రోజుల్లో నీళ్లిచ్చి చూపిస్తం
- సర్కార్‌కు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సవాల్

సూర్యాపేట, మార్చి 1 (నమస్తే తెలంగాణ): 'దండం పెట్టి అడుగుతున్నా.. పంటలకు నీళ్లియ్యండి. ఇప్పటికే సగం పంటలు ఎండినయ్.. ఇప్పుడు నీళ్లిచ్చినా మిగతా సగం పంటలనైనా కాపాడుకోవచ్చు' అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పెన్‌పహాడ్ మండలం గాజుల మల్కాపురం, చిన్నగారకుంటతండాలో ఎండిన పంటలను శనివారం ఆయన పరిశీలించారు. జగదీశ్‌రెడ్డి వచ్చారనే విషయం తెలిసిన రైతులు పెద్దఎత్తున తరలివచ్చారు. 'కేసీఆర్ పాలనలో, మీరు › 5వ పేజీలో

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 438**

### మరో రైతు ఆత్మహత్య

అప్పులు తీర్చే మార్గం లేక.. అన్నదాత బలవన్మరణం

ఖమ్మం జిల్లా చిన్నమండవలో విషాదం › 5



తెలంగాణభవన్‌లో శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డికి బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్, చిత్రంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తదితరులు

# నీళ్లు పాతాళానికి .. నిధులు ఢిల్లీకి

- బ్యాగులు మోయడమే ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర
- ఇది కాంగ్రెస్ రాష్ట్ర కొత్త ఇన్‌చార్జికి తెల్వదేమో!
- తన బ్యాగులు మోయొద్దని ఆమె అనడం పెద్దజోక్
- మైక్‌లో చెప్పేందుకు రేవంత్ మంచి పనులే చెయ్యలే
- చెడు చెప్పడం మొదలుపెడితే చెవుల నుంచి రక్తమే
- కేసీఆర్ పాలన స్వర్ణయుగం.. రేవంత్‌ది చీకటియుగం
- క్రైమ్‌రేట్, అప్పులు, ఆత్మహత్యల్లో రాష్ట్రం రైజింగ్
- తెలంగాణకు ఎన్నటికీ కేసీఆరే శ్రీరామరక్ష
- పార్లమెంట్ అయినా, పంచాయతీ ఎన్నికలైనా గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టీకరణ
- కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు
- శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి సహా కాంగ్రెస్, బీజేపీ నుంచి కారెక్కిన 500 మంది చేవెళ్ల నేతలు

"మంచిని మైక్‌లో చెప్పాలి.. చెడును చెవిలో చెప్పాలని కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో సెలవిచ్చిన రేవంత్‌రెడ్డి.. ఒక్క మంచి పని కూడా చేయలేదు కాబట్టే ఎవరూ మైక్‌లో చెప్పడం లేదు. రేవంత్ పాలనలో చేసిన చెడు మాత్రం చాలా ఉన్నది. చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతది. - కేటీఆర్ › 3

### 15 నిమిషాల ముందే గేట్లు క్లోజ్

- 8:45 గంటలలోపు వచ్చిన వారికే ఎంట్రీ
- ఆ తర్వాత వస్తే పరీక్షరాసే చాన్స్ కోల్పోయినట్టే
- సంచలన నిర్ణయం తీసుకున్న ఇంటర్‌బోర్డు
- ఇదివరకు ఒక నిమిషం లేట్ నిబంధన అమలు
- ఈ నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు › 10



## గౌడన్నల పోరు.. తలొగ్గిన సర్కారు

- గీత పారిశ్రామిక కార్పొరేషన్‌కే నీరాకేఫ్ : మంత్రి పొన్నం
- ఆగమేఘాలపై సర్క్యులర్ జారీచేసిన ప్రభుత్వం › 5
- సర్క్యులర్‌తో సరిపెట్టొద్దు.. జీవో ఇచ్చేదాకా పోరాటం
- త్వరలో లక్షలాది మందితో మహాసభ: గౌడ సంఘాలు

## కొల్లాపూర్‌లో కాంగ్రెస్ గూండాగిరీ



కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన రవినాయక్

- మరో బీఆర్‌ఎస్ నేతపై హత్యాయత్నం
- మారణాయుధాలతో విచక్షణారహితంగా దాడి
- అడ్డువచ్చిన కుటుంబ సభ్యులనూ వదలలే
- స్టేషన్‌కు వెళ్లినా పట్టించుకోని పోలీసులు › 5
- క్షతగాత్రులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ
- జూపల్లి అండతోనే దాడులు: బీరం హర్షవర్ధన్‌రెడ్డి

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 64 | 95 | 170 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 117 | 193 |

Conditions Apply

Issued in the interest of consumers

# హోంగార్డులపై ఆంక్షల కత్తి

- 21 రోజులు విధులకు రాకుంటే వేటే
- పది రోజుల్లో వివరణ ఇవ్వకున్నా పనిష్మెంట్
- క్రమశిక్షణ చర్యల్లో జరిమానాల విధింపు
- రహస్యంగా పోలీసుశాఖ ఉత్తర్వులు జారీ!

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : 'అన్నా.. ఎప్పుడూ లేనిది కాంగ్రెస్ ప్రభుత్వంలో హోంగార్డులపై కఠిన ఆంక్షలు పెట్టారు. మా బాధలు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియడం లేదు.' అంటూ కన్నీటి పర్యంతమవుతూ ఆత్మీయులకు, మీడియా ప్రతినిధులకు హోంగార్డులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. ప్రభుత్వం రహస్యంగా ఇచ్చిన మెమోలు, ఉత్తర్వుల వల్ల › 6వ పేజీలో

PATANJALI wellness Yoga, Ayurveda & Naturopathy

Yoggram and Niramayam

అల్లోపతి డాక్టర్లకు ప్రత్యేకమైన హెల్త్ గిఫ్ట్
ఈ హోలిని వెల్‌నెస్‌తో జరుపుకోండి

MD, MBBS, సర్జన్లు, డెంటిస్ట్‌లు, డెర్మటాలజిస్ట్‌లు, ENT నిపుణులు, కంటి వైద్య నిపుణులు, ఆర్థోపెడిస్ట్‌లు, గైనకాలజిస్టులు, కార్డియాలజిస్ట్‌లు మొదలైన అల్లోపతి వైద్య నిపుణుల కొరకు పతంజలి వెల్‌నెస్, నిరామయం మరియు యోగగ్రామ్ ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది.

సేవలను అందిస్తున్న డాక్టర్లకు 50% తగ్గింపు | రిటైర్డ్ డాక్టర్లకు 100% తగ్గింపు


మానవాళికి సేవలను అందిస్తున్న వారికి అంకితం చేస్తున్నాము

సనాతన సంస్కృతి మానవాళికి సేవలనందిస్తున్న డాక్టర్లను దేవుడిగా పరిగణిస్తుంది. అయితే, ఒక బాధాకరమైన వాస్తవం ఏమిటంటే తమ రోగులకు సేవలనందిస్తున్న డాక్టర్లు అనారోగ్యానికి గురవుతారు. మెడికల్ ప్రాక్టీషనర్ల మితిమీరిన బిజీ షెడ్యూళ్ల వల్ల వారు ఆరోగ్యకరమైన జీవనశైలి, యోగా మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అనుసరించలేకపోతున్నారు. దీంతో వారుకూడా బీపి, థైరాయిడ్, షుగర్, ఆస్తమా, కాలేయ వ్యాధి, కిడ్నీ సమస్యలు, గుండె జబ్బులు, గర్భాశయ నొప్పులు మరియు ఊబకాయం వంటి తీవ్రమైన వ్యాధులను ఎదుర్కొంటారు.

అమితమైన ప్రేమ, గౌరవం మరియు కరుణతో మేము డాక్టర్లు అందరిని పతంజలి వెల్‌నెస్, యోగ్‌గ్రామ్ మరియు నిరామయంనకు ఆహ్వానిస్తున్నాము.

వారి జీవనశైలికి సంబంధించిన మరియు నయంచేయలేని వ్యాధులను శాస్త్రీయ విధానంతో నిర్వహిస్తాము, రివర్స్ చేస్తాము మరియు వేరు చేస్తాము మరియు పంచకర్మ మరియు షట్‌కర్మ ద్వారా వారి శరీరాలను శుభ్రపరుస్తాము. థెరపీల కోసం చెల్లింపుల సామర్థ్యం ఉన్న వారికి 50% తగ్గింపు లభిస్తుంది. ప్రతి వ్యక్తికి రోజుకు 10 థెరపీలు అందించబడతాయి, దీని ధర రూ.5000 నుండి రూ.10000 వరకు ఉంటుంది. ఈ వైద్యులు శిరోధార, అభ్యంగ, బాహ్య మరియు అంతర్గత వస్తీ, హైడ్రోథెరపీ, కోలన్ థెరపీ, శృంగి థెరపి, వాత మోక్షం, రక్త మోక్షన్, ఆక్యూపంక్చర్, ఆక్యుప్రెషర్, ఓజోన్ థెరపీ, యజ్ఞ థెరపీ మరియు వ్యాధులకు తగ్గట్టు అనేక ఇతర చికిత్సలతో రోజువారి నిర్విషీకరణ పద్ధతి పొందుతారు. వారు మన ప్రాచీన రుషుల యోగా మరియు ఆయుర్వేద వారసత్వాన్ని ఇక్కడ అనుభవిస్తారు.

ప్రత్యేకం - ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగాల నుండి రిటైర్డ్ అయిన మరియు ఆదాయ వనరులు లేని వారికి 100% ఉచిత యోగా, ఆయుర్వేద, పంచకర్మ, మరియు షట్‌కర్మ చికిత్సలను అందిస్తాము, ఎందుకంటే వారికి సేవ చేయడం మా హక్కు.




గమనిక: టైప్ 1 మధుమేహం, కాలేయ, కిడ్నీ ఫెయిల్యూర్, క్యాన్సర్, ఆటో ఇమ్యూన్ వ్యాధి ఉన్న పేషెంట్స్‌కు 25% తగ్గింపు మార్చి నెలలో మాత్రమే ఉంటుంది.

వారం రోజుల చికిత్స కొరకు పతంజలి వెల్‌నెస్‌ను సంప్రదించండి మరియు రిజిస్ట్రేషన్ చేసుకోండి:

8954666111, 8954666222, 8954666333 (Working hours - 6 am to 10 pm),
or visit: www.patanjaliwellness.com | booking@patanjaliwellness.com

ఆన్‌లైన్ పేమెంట్ చేయలేకపోతే మీరు ఇక్కడకు వచ్చి నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చును.